# శాంతి

# SANTI

విశ్వమానవ సౌభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

June / జూన్ -2023

ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేధ్ధవ్యం శరవత్ తన్మయోభవేత్



**పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్ మహారాజ్**

జననం : 1895 మరణం : 1982

## లోకశాంతి ప్రార్థన

(వ్యక్తి శాంతికి - విశ్వశాంతికి)

పూజనీయమైన ఓ దివ్య స్వరూపా!
మా లోపలను వెలుపలను మీదను క్రిందను అంతటను
నిండియున్న ఓ సర్వాంతర్యామి! మా లోపల ప్రత్యణువు
నందును ఇమిడి యుండి మా నేత్రములకు నేత్రము,
కర్ణములకు కర్ణము, హృదయములకు హృదయము,
మనస్సులకు మనస్సు, శ్వాసలకు శ్వాస, ప్రాణములకు ప్రాణము,
ఆత్మలకు ఆత్మవై వెలుగొందు ఓ దేవా! ప్రేమైక మూర్తీ !
నిన్ను తెలుసుకొను భాగ్యము ఇప్పుడు ఇచ్చటనే మాకు ప్రసాదింపుము.
ఓ తేజోమయమూర్తీ! తూర్పు పడమరల
ఉత్తర దక్షిణముల, ఈ విశ్వము నందంతటను అందరును
నీ దివ్య తేజస్సును గ్రహింతురు గాక!
ఓ సచ్ఛిదానంద స్వరూపా !
ప్రతి మానవ హృదయమునందును, నానాజాతి మధ్యమునను
శాంతి సామరస్యములను ప్రతిష్ఠింపజేయుము.
ఓ దేవా! ఇదియే మా మనః పూర్వకమైన ప్రార్థన.

లోకాస్సమస్తా స్సుఖినో భవంతు !

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఏకం సత్ విప్రా బహుధా వదంతి
ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.
- ఋగ్వేద సంహిత

# శాంతి
# SANTI

**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

Vol./ సంపుటి : **99** June / జూన్ -**2023** No./ సంచిక : **6**

| వ.నెం. | విషయసూచిక | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రార్థన - నిరఞ్జనాష్టకమ్ (శ్రీ శంకరాచార్య విరచితం) | 2 |
| 2. | ధ్యానము - శ్రీ శంకరాచార్యవిరచిత కాశీపంచకము | 2 |
| 3. | శ్రీ ఓంకార్ ఆత్మకథ - అనువాదం : బొప్పన అరుణాదేవి | 3 |
| 4. | ప్రేమ జయిస్తుంది - స్వామి జగదాత్మానంద | 6 |
| 5. | ఆనంద రామాయణము - పరిష్కర్త: స్వామి సత్యాత్మానంద | 8 |
| 6. | గురువాచకకోవై - మురుగనార్ | 11 |
| 7. | ధర్మపరిరక్షణకు నాలుగు పీఠాలు - వాగ్దేవు శారద | 14 |
| 7. | తులసీ సర్వస్వము- శ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్యం | 17 |
| 8. | కార్యక్రమములు - విరాళములు | 23 |

**ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులుకాని, సంపాదకులు కారు.**

జీవిత సభ్యత్వం రూ. 1000/- లు సాలుసరి రూ. 100/-



# ప్రార్థన

## శ్రీ శంకరాచార్యకృత నిరఞ్జనాష్టకమ్

**శ్లో॥** అథో న చోర్ధ్వం న శివో న శక్తిః,
పుమాన్ న నారీ చ లిఙ్గమూర్తిః ।
బ్రహ్మన విష్ణు ర్న చ దేవరుద్ర,
స్తస్మై నమో బ్రహ్మనిరఞ్జనాయ ॥

ఊర్ధ్వాధోదేశములు లేనిది, శివశక్తులు కానిది, స్త్రీ పురుషమూర్తి కానిది, లింగమూర్తి కానిది, బ్రహ్మవిష్ణురుద్రులలో నెవ్వరును గాక ఒప్పుచుండెడు నిరంజన బ్రహ్మమునకు నమస్కారము.

# ధ్యానము

## శ్రీ శంకరాచార్యకృత కాశీపంచకమ్

**శ్లో॥** కాశ్యాం హి కాశతే కాశీ కాశీ సర్వప్రకాశికా, ।
సా కాశీ విదితా యేన తేన ప్రాప్తా హి కాశికా ॥

ఆత్మజ్ఞానమనే కాశీయందు కాశీక్షేత్రము ప్రకాశించుచున్నది. ఆ ప్రకాశకమైన జ్ఞానము ఎవనిచేత తన స్వరూపముగా తెలియబడినదో, అతడు ఆ పరమాత్మ స్వరూపుడే.

సముద్రగర్భంలో అత్యంత విలువైన ముత్యం వుంటుంది. అది చాలా చిన్నది. అయినా ఎంతో విలువైనది. దాన్ని సంపాదించడం కష్టం. ఆత్మ ముత్యం మాదిరిగా వుంది. ఆ ఆత్మను కనుక్కోవాలంటే చాలా లోతుకు మునగాలి. ముత్యాన్ని చేరేంతవరకు అట్టడుగుకు మునిగి వెళ్ళాలి. **-భగవాన్ శ్రీ రమణ మహర్షి**

మనస్సు పరిపూర్ణంగా శుద్ధమైతే అసలైన పరివర్తన సంభవించి, తన దేహంతో ఉన్న అపసవ్యతాదాత్మ్యతను విడిచిపెట్టి, తనను తాను ఆత్మగా గుర్తించు కొనగలుగును. ఆత్మతో తాదాత్మ్యత ఏర్పడిన మరుక్షణమునందే దేహము పట్ల, బంధువుల పట్ల, మిత్రులపట్ల ఆస్తిపాస్తులు పట్ల అప్రయత్నంగానే భ్రాంతి విడివడును. - **స్వామి సచ్చిదానంద**

మనస్సు అతి నిర్మలమై, ఇతర చింత లేవియు లేని స్థితిలో మాత్రమే ఆత్మభావన, ఆత్మదర్శనము గలుగును. - **సద్గురు శ్రీమలయాళస్వామి**

# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ

**మూలం : స్వామిఓంకార్** **అనువాదం : బొప్పన అరుణాదేవి**

## అధ్యాయం - 43

## వాల్తేరు ఆశ్రమంలో పవిత్ర క్షణాలు – *సుశీలాదేవి*

వాల్తేరులోని ఋషికొండ బీచ్‌లోని ఆశ్రమంలో వినీలాకాశం ఎదురుగా అరేబియా సముద్రపు ఒడ్డున జీవితం ఎంతో ఆహ్లాదకరంగా గడిచిపోతోంది. ఎవరికి అయినా స్వర్గభూమిలో, దేవతలు నివసించే భూమిలాగా భావన కలుగుతుంది. ప్రతిరోజు అత్యద్భుతమయిన సౌందర్యంతో అలరారే సూర్యోదయ, సూర్యాస్తమయాలు దివ్యానుభవాన్ని కలుగచేస్తాయి. ఆ సూర్యకిరణాల బంగారు కాంతులు ఆనందంతో నాట్యమాడుతున్న సముద్రపు అలల మీద పరుచుకొని అందంగా కనిపిస్తుంది. మేము నివాసముంటున్న కుటీరాలు తాటిచెట్ల మధ్య, అందంగా గుబురుగా విరగ బూసిన మందారచెట్ల మధ్య ఉన్నాయి. అక్కడినుండి చూస్తుంటే ప్రకృతి సౌందర్యం మనస్సుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించేది.

భగవదనుభూతిని పొందటము. ఆయనకు సన్నిహితంగా ఉండటము చాలా సులభం. ఆయన సన్నిధి భగవంతుని బిడ్డలందరికి ఇళ్ళు వంటిది. మన చుట్టూ ఉన్న ప్రకృతిని తిలకించి, ఆస్వాదించి, ఆనందించ గలగటమే భగవదనుభూతిని పొందటం. ఏ జీవుని హృదయంలో ప్రేమ, దయ, సౌందర్యం, గొప్పతనము నిండి ఉంటుందో అదే భగవంతునికి నిలయం. సముద్రపు అలలు తెల్లని ఇసుక తిన్నెలను తాకుతూ చేస్తున్న సవ్వడిలో ఓంకారనాదము వినిపిస్తోంది. సముద్రపు పక్షుల కిల కిలారావాలలో కూడా ఓంకారమే ధ్వనిస్తోంది. వెనుకవైపు కనుచూపు మేర పచ్చని పంటపొలాలు, అందులో పనిచేస్తున్న మనుషులు కనిపిస్తున్నారు. పంటపొలాలను దాటి దూరంగా కొండల వరసలు అద్భుతమయిన శిల్పసౌందర్యంతో, నైపుణ్యం గల శిల్పి వివిధ ఆకృతులు చెక్కినట్లుగా ఉన్నాయి. హనుమంతవాగు ఎక్కడో కొండల్లో పుట్టి దట్టమయిన కీకారణ్యంలో నివసించే అనేక మృగాల దాహార్తిని తీరుస్తూ మా కుటీరాల దగ్గరగా పారుతూ చివరికి సముద్రుడిలో ఐక్యమవుతూ ఉంది.

పవిత్ర గ్రంథాలన్నింటిలో నదులు సముద్రములో కలిసే ప్రదేశాలు, నదీ తీరాలు, ఆశ్రమాలు, దేవాలయాలు నిర్మించడానికి అనుకూలమయిన పవిత్రతను కల్గిఉంటాయి అని తెలియచేస్తున్నాయి. జీవుని ఆత్మ పరమేశ్వరుని ఆత్మతో ఐక్యతను పొందటాన్ని అది సూచిస్తుంది. దీనికే ప్రకృతి పురుషుల ఐక్యత అని కూడా అంటారు. హనుమంతవాగు ఎంతో ప్రాచీనమయినది. అతి పవిత్రమయినది. సింహాచలము కొండల్లోంచి పరమ పవిత్రమయిన స్థలములో పుట్టింది. ఈ ప్రదేశంలో సింహాచలము



చాలా గొప్ప పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిచెందింది. అది సాధువులకు వరం లాంటిది. భగవంతుని అనుగ్రహము వలన ఆ కాలంలో అది పవిత్రమయిన స్నానఘట్టంగా విరాజిల్లింది. చిన్న జలపాతంలా కొండలమీద నుండి పడే ఆ జలధారల్లో స్నానం చేసిన వారికి జబ్బులను నయం చేసే అమృతధారగా ప్రసిద్ధి చెందింది. ఎందరో యాత్రికులు అక్కడ స్నానమాచరించి స్వామీజీ పాదాలను ఆశ్రయించడానికి గుంపులుగా వచ్చేవారు.

సముద్రము వైపుగా చూస్తూ ఉంటే ఋషికొండ పర్వతము అగ్నిపర్వత శిఖరంలా తేజోవంతంగా కనిపిస్తుంటుంది. అది సముద్రంలోనికి చొచ్చుకొనిపోయి చాలా పెద్ద వరసల్లో ఉండే పర్వతాల సముదాయము. అనాదికాలము నుండి ఆ పరమపవిత్రమయిన పర్వతశ్రేణుల మీద సాధుమహాత్ములు, ఋషిపుంగవులు గుంపులు గుంపులుగా చేరి సామూహికంగా తపశ్చర్యలు, సాధనలు సాగించేవారట. వారి తపస్సు లోకకళ్యాణం కోసం ధారపోసేవారు. అదేవిధంగా పూజ్య స్వామీజీ మరియు ఇతర శాంతి ఆశ్రమసాధకులు ఆనాటి పూర్వకాలపు ఋషుల మాదిరిగా సమస్త మానవాళి సౌభాగ్యం కోసం కృషి చేస్తున్నారు. ఈ పవిత్రమయిన ప్రదేశంలో పవిత్రమయిన అంతరంగశుద్ధి కల సాధకులు మరొక పర్యాయము వారి అనంత మయిన శాంతిని, ప్రేమను తమ జీవితాలను ప్రపంచశాంతి కోసం ధారపోయడానికి సంకల్పం చేశారు. పవిత్రమయిన ఆ పర్వతపాదపీఠము వద్ద ఎప్పుడో నిర్మించబడిన దేవాలయము శిథిలావస్థకు చేరుకొంది. దానిని తిరిగి జీర్ణోద్ధారణ గావించి అక్కడికి దర్శనానికి వచ్చే పవిత్రాత్మ స్వరూపులందరికి భగవంతుని ఆరాధించుకుని పగలు రాత్రి సేవించుకోవడానికి అవకాశం కల్పించారు.

బెస్తపల్లె నుండి ప్రతిరోజు మా ప్రియమయిన బెస్త ప్రజలు గుంపులుగా వారి రోజువారి కార్యక్రమాలు ముగిసిన తర్వాత సాయంత్రపు వేళల్లో ఆశ్రమానికి వచ్చి శరీరానికి అవసరమయిన మందులు, బుద్ధికి తోడ్పడే ఆధ్యాత్మిక లాభాన్ని పొంది వెళ్ళేవారు. వారికి బలమయిన విశ్వాసము, నమ్మకము ఏర్పడడానికి కారణము వారు పొందుతున్న వైద్యసేవల వలన వారిలో మంచి ఆరోగ్యము చేకూరటమే. ఆ విధంగా గొప్ప వేదాంత ప్రబోధకులు గెలాలీ వారితో చాలా ఎక్కువ సమయాన్ని గడుపుతూ, వారిలోంచి కొందరు శిష్యులను కూడా తయారుచేసుకొని 'మాయ' అనే చేపల వలలోనుండి చేపలను బయటికి తీసినట్లుగా చేయగలిగారు.

క్రితం రాత్రి పూజ్య స్వామీజీ మరియు వారి శిష్యబృందము వైశాఖ పూర్ణిమ సందర్భంగా శాంతి సౌభాగ్యాలు లోపించి బాధలకు లోనవుతున్న వారందరికి శాంతి కలగాలని క్రతువులు నిర్వహించారు. ప్రకృతి తన సహజలక్షణాలను చూపిస్తూ పౌర్ణమి చంద్రుని వెన్నెల వెలుగులను, తెల్లని పాలవంటి తేజస్సును భూమిపైన,

సముద్రంపైన ఆవరించుకొని ఆహ్లాదాన్ని కలిగిస్తోంది. మలయమారుతం చల్లగా హాయిగా తాకుతూ వైశాఖ పూర్ణిమ చంద్రుని వెన్నెల కిరణాలకు తోడుగా ప్రపంచము దుఃఖానికి, బాధలకు ఓదార్పుగా పలకరిస్తున్నట్లుగా ఉంది.

ఈ ప్రపంచపు కర్మబంధాలనుండి విముక్తులయి భౌతికంగా, ఆధ్యాత్మికంగా ఆశీర్వదించబడిన మహాత్ముల పవిత్రమయిన, ప్రశాంతమయిన స్థలములో నివసించే వారికి చేయవలసిన కర్తవ్యం, బాధ్యత ఎంతో ఉంది. అలాంటి వారు కేవలము వారి బంధవిముక్తి కోసం మాత్రమే స్వార్థంతో ప్రవర్తించకూడదు. వారి ఆత్మోన్నతితో పాటుగా ఇతరులకు కూడా ఆత్మోన్నతి కల్గించడానికి ప్రయత్నించాలి. ప్రపంచం యావత్తు అజ్ఞానం అనే చీకటిలో మగ్గిపోతూ, రక్తం కారుస్తూ ఉంటే తాను మాత్రం కళ్ళు మూసుకొని నిర్వాణ సుఖాన్ని అనుభవించటము, వేదాంత శాస్త్రవిచారణ చేస్తూ స్వార్థపూరితమయిన శుష్కవేదాంతాన్ని చెవుల్లో నిలుపుకోవటం సమంజసం కాదు. మనలో కలిగిన జాగృతి వలన మనము తిరిగి ఉన్నతోన్నతమయిన శక్తిని, తెలివిని, ప్రేమను పంచిపెట్టి పరిస్థితులను సరిదిద్ది సృష్టిలోని చరాచరములన్నింటికి శాంతిని ప్రసాదించవచ్చును. దానికోసం ముందుగా మనము మన అంతరంగాన్ని పరిశుద్ధంగావించుకొని, మన ఆచరణ సక్రమంగా ఉండే విధంగా జాగ్రత్త వహించి, పవిత్రమయిన శ్వాసతో కర్తవ్యోన్ముఖులు కావాలి. బుద్ధభగవానుడు, జీసస్ క్రీస్తు, శ్రీకృష్ణభగవానుడు అందించిన ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ వారి అడుగుజాడల్లో నడుస్తూ ఈప్రపంచాన్ని మరింత ప్రగతిపథంలోనికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నించాలి. ఆ అవతార పురుషులు అందించిన మార్గంలో మనం ప్రయాణించి వచ్చాము. ఆ వారసత్వాన్ని మనము ముందుకు కొనసాగించాలి. ప్రపంచ మానవాళికందరికి ఆదర్శవంతమయిన, శాంతియుతమయిన, అందమయిన, అనుసరణీయమయిన జీవన విధానాన్ని సూచించాలి.

వైశాఖ పూర్ణిమ స్ఫూర్తితో, మన జీవిత లక్ష్యం, గమ్యము మన హృదయాలను ఆవరించుకొని, ప్రపంచ మానవాళికందరికి దానిని అందించేలాగా జీవిద్దాము. పరమాత్మ అందరికి ఆయుష్షు, ఆరోగ్య, యశస్సు, సుఖసంతోషాలను అందించు గాక!

**ఓం! ఓం! ఓం!**

బుద్ధి ఆత్మను గ్రహించలేదు. కాని ఆత్మలో – సముద్రమందు బుడగలాగ – కలసిపోగలదు. బుడగ సముద్రము నుండి విడివడలేదు, కాని పగిలి సముద్రములో కలసిపోగలదు. అదేమాదిరి, బుద్ధి – మూలమైన ఆత్మ నుంచి విడివడలేదు. కాని ఆత్మలో లీనము కాగలదు.

**- స్వామి రామతీర్థ**

ఆత్మ పరిశోధన చాల ముఖ్యము. మాయచేత ఇతరులను పరిశోధించునే గాని, తనను తాను పరిశీలించుకొనడు. ఆత్మ పరిశోధన తోడనే ఆధ్యాత్మికత (మతము) ప్రారంభమగును.

**- స్వామి ఓంకార్**



# ప్రేమ జయిస్తుంది

**-స్వామి జగదాత్మానంద**

పిట్రిమ్ ఎ. సోరోకిన్ తన చక్కని గ్రంథం, "ప్రేమ యొక్క శక్తులు" (పవర్స్ ఆఫ్ లవ్)లో, "నిస్వార్థమైన ప్రేమకు సృజనాత్మక, రోగనివారక లక్షణాలు మెండుగా ఉన్నాయి. చాలామంది ఊహించగలిగే దానికన్నా అవి ఎక్కువే! ప్రేమ ప్రాణం పోయగల శక్తి. శారీరక, మానసిక, నైతిక ఆరోగ్యం కోసం అది అవసరం. అన్ని జీవుల హితాన్ని కోరుకునేవారు అహంకారులకన్నా ఎక్కువ కాలం జీవిస్తారు. ప్రేమ కొరవడిన పిల్లలు ఉత్తేజాన్ని కోల్పోయి, నైతికంగా, సామాజికంగా లోపభూయిష్టులవుతారు. నేరాలను చేయించే, రోగాలను కలిగించే, ఆత్మహత్యకు పురికొల్పే స్వభావాలకు అత్యంత శక్తిమంతమైన విరుగుడు ప్రేమయే. ద్వేషానికీ, భయానికీ, మానసిక వ్యాధులకు కూడా అదే విరుగుడు. లోతైన, నిరంతరమైన సంతోషాన్ని పొందడానికి తప్పనిసరి అయిన నియమం ప్రేమ. మంచితనం, స్వేచ్ఛ అత్యున్నత స్థితిలో ఉండేది ప్రేమలోనే. మానవాళి యొక్క ఔన్నత్యానికి అతి చక్కని, అత్యంత శక్తిమంతమైన విద్యను అందించే శక్తి ప్రేమయే. అందరు మానవులపట్ల హద్దులెరగని ప్రేమయొక్క శక్తి మాత్రమే మనుష్యుల మధ్య పోరాటాన్ని రగిలించే శక్తుల్ని ఓడించగలదు. అది మాత్రమే ఈ భూమిమీద మనిషికి మనిషే పరీక్షగా మారడాన్ని ఆపగలదు. ప్రేమలేనిదే ఏ కవచం, ఏ యుద్ధం, ఏ రాయబారాలు, ఏ అణగద్రొక్కే సైన్యశక్తి, ఎటువంటి పాఠశాల విద్య, ఎటువంటి రాజకీయ, ఆర్థిక విధానాలు, చివరికి హైడ్రోజన్ బాంబులు ఉన్నాయన్న భయం కూడా ఆ మారణహోమాన్ని ఆపలేవు. ప్రేమ మాత్రమే అ అద్భుతాన్ని సాధించగలదు. అయితే ప్రేమ యొక్క స్వభావాన్ని, దాన్ని తయారుచేసుకోవడానికి, కూడబెట్టుకోవడానికి, ఉపయోగించడానికి కావలసిన సమర్థమైన పద్ధతుల్నీ మనం చక్కగా తెలుసుకోవాలి."

ప్రేమ మనిషి మనుగడకు అమృతం లాంటిది. దానికి శారీరక, మానసిక రుగ్మతలను కూడా కుదిర్చే శక్తి ఉందని కనుగొన్నారు. ఎవరైతే తన మనస్సులో ద్వేషాన్ని నింపుకుంటాడో వాడు తన మానసిక స్థితిని పాడుచేసుకోవడమేకాక తన ఆరోగ్యాన్ని, జీవితాన్ని కూడా పాడుచేసుకుంటాడు. మరొకవైపు ప్రేమ, కరుణ, స్నేహం మొదలైనవి మనశ్శాంతిని పెంపొందించడమే కాక మనిషిలో ఒక సమతూకం కలిగిన దృక్పథాన్ని ఏర్పరుస్తాయి. ఎవరైతే ఈ లక్షణాలను పెంచుకుంటాడో వాడు ఎటువంటి పరిస్థితులలోనైనా సరే శాంతి, సంతోషాలను పొందుతాడు.

మాతృప్రేమ పిల్లల పెరుగుదలకు కావలసిన కీలకమైన అవసరం. వెచ్చని తల్లిప్రేమను పొందలేని పిల్లలు వ్యాధులు, ఆకలి, పౌష్టికాహార లోపాలకు గురై, అనారోగ్యంపాలై త్వరలోనే చనిపోతారు. ఈ దిశలో సరికొత్త ప్రయోగాలు చేసిన

వారిలో రీన్ ఎ.స్పిట్జ్ ఒకరు. ఆయన ఒక అనాథాశ్రమంలో 34 అనాథలైన చంటి పిల్లలు చనిపోయిన వైనాన్ని ఆయన చిత్రీకరించి వెలుగులోకి తెచ్చారు. 'దొరికిన పిల్లల అనాథాశ్రమం'లో పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. ఒక్క తల్లిప్రేమ తప్ప. ఆ పిల్లల మరణానికి మాతృప్రేమ లేకపోవటమే బలమైన కారణం. వారి జవజీవాలు నీరుగారిపోయే వైనాన్ని డా.స్పిట్జ్ తీసిన ఛాయాచిత్రంలో ప్రత్యక్షంగా చూడవచ్చు. వారి తల్లిదండ్రులనుండి వారిని వేరు చేశాక మూడునెలల్లోనే ఆ పసిపిల్లలకు ఆకలి మందగించి, నిద్రపట్టక, చిక్కిపోయి, మూలుగుతూ వణకడాన్ని మనం చూడవచ్చు. ఇంకొక రెండునెలల తర్వాత వారు మానసిక వికలాంగులలాగా కనపడసాగారు. వారిలో ఇరవైయ్యేడుమంది సంవత్సరం తిరగకముందే మరణించారు. ఇరవైయ్యొక్కమంది ఇంకొంతకాలం జీవించినా, ఎంతగా మారిపోయారంటే వారిని మానసిక వికలాంగులుగా మాత్రమే పేర్కొనగలం.

మానసిక, నైతిక రుగ్మతలను కుదర్చడంలో ప్రేమకు గల శక్తి చాలా ముఖ్యమైనది. అప్పుడే పుట్టిన పిల్లల యొక్క మానసిక, నైతిక వికాసానికి, వారు మంచి మనుష్యులుగా ఎదగడానికి ప్రేమించడం, ప్రేమించబడడం అత్యవసరమైన విషయాలు. మనిషియొక్క మనస్సును, శరీరాన్ని ప్రేమ కుదుటపరచి, పునరుజ్జీవింప చెయ్యడమే కాక మనిషి మానసికంగా, నైతికంగా, సామాజికంగా, జవజీవాలతో పెరిగే నిర్ణయాత్మక కీలకమని తనను తాను ఋజువు చేసుకుంటుంది. ప్రేమించడం, ప్రేమించబడడం మనిషి చక్కగా ఎదగడానికి, మానవజీవితం సజావుగా సాగడానికి తృణీకరించలేని అతి ముఖ్యమైన 'విటమిన్' (కీలకం)గా పనిచేస్తుంది.

తన ఆత్మ పరమాత్మ స్వరూపమే అని యోగి అంతర్గతంగా దర్శించగలిగితే అతనికే తెలుస్తుంది తాను పరమాత్మ వలెనే మార్పు చెందని, సృష్టించబడలేని నిరంతర ప్రశాంతత గల్గిన ఆత్మ మాత్రమేనని. కనుక సాధకులందరు తమ ఆత్మ స్వరూపము యొక్క నిజపరిస్థితి తెలుసుకునేంత వరకు గాఢమైన ధ్యానము ద్వారా అంతర్ముఖులై తగుసాధన చేయగలరు. - **శ్రీశ్రీ పరమహంసయోగానంద**

ఆత్మయొక్క ఈ అనంతశక్తిని భౌతిక ప్రపంచం మీదకి ప్రసరింపజేస్తే అది భౌతిక సంపదలను ఇస్తుంది. ఆలోచనా విధానంపై ప్రసరింపజేస్తే బుద్ధిని వికసింప జేస్తుంది. మనస్సుమీద మనస్సునే పనిచేయిస్తే మనిషిని దేవుణ్ణి చేస్తుంది. - **స్వామి వివేకానంద**

పరమాత్మను ధ్యానించడానికి మనస్సును ఉపయోగించినా, కడకు ఆత్మచేతనే ఆత్మను కనుగొంటాము. బండిలో కూర్చొని ఇంటికి వచ్చినవాడు, బండి దిగి ఇంటిలో ప్రవేశించులాగున మనస్సును వదలిపెట్టి తన్ను తాను కనుక్కొంటాడు. కాని మనస్సుతో ఆత్మను కనుక్కోడు. ఎందుకంటే, మనస్సుకు ఆత్మ విషయం కాదు, మనస్సే ఆత్మకు విషయం. ధ్యానం వల్ల శుద్ధమైన మనస్సు గలవారికి తప్పక ఆత్మజ్ఞానం ఉదయిస్తుంది. ఇదే పరమాత్మ అనుగ్రహం. - **శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామి వారు**



# వాల్మీకి మహర్షి విరచిత ఆనంద రామాయణము

**పరిష్కర్త : స్వామి సత్యాత్మానంద**

## 1. సారకాండ – 1వ సర్గ

**శ్రీ వాల్మీకి రువాచ**

**వామే భూమిసుతా పురస్తు హనుమాన్ పృష్ఠే సుమిత్రాసుతః**
**శత్రుఘ్నో భరతశ్చ పార్శ్వదళయోర్వాయ్యాదికోణాదిషు చ ।**
**సుగ్రీవశ్చ విభీషణశ్చ యువరాట్ తారాసుతో జాంబవాన్**
**మధ్యే నీలసరోజకోమలరుచిం రామం భజే శ్యామలమ్ ॥ 1**

**ఆదౌ రావణమర్దనం ద్విజగిరా తీర్థాటనం సీతయా**
**సాకేతే దశవాజిమేధకరణం పత్న్యా విలాసాటనమ్ ।**
**స్త్రీపుత్రగ్రహణం స్నుషార్థమటనం పృథ్వ్యాశ్చ సంరక్షణం**
**రామార్చాదినిరూపణం దయితయా స్వీయం స్థలారోహణమ్ ॥ 2**

**ఏకదా పార్వతీ దేవీ శంకరం ప్రాహ హర్షితా ।**
**కైలాసవాసినం నత్వా రామభక్త్యేకతత్పరా ॥ 3**

**పార్వత్యువాచ ।**
**శంభో త్వయా పురాణాని కథితాని మమాంతికే ।**
**రఘునాథస్య చరితం జన్మకర్మసమన్వితమ్ ॥ 4**

తా॥ పరమ కారుణ్యమూర్తియైన శ్రీ వాల్మీకి మహర్షి జనులను అనుగ్రహించుటకు శ్రీమత్ ఆనంద రామాయణమను మహాకావ్యమును చెప్పదలచి, ముందుగా శ్రీ సీతారాములవారిని ప్రార్థించుచున్నారు.

యెడమవైపున సీతాదేవియు, ముందువైపున హనుమంతుడును, వెనుక వైపున లక్ష్మణుడును, ఇరువైపుల భరత, శత్రుఘ్నులును, వాయువ్యము మొ॥ మూలలలో సుగ్రీవుడు, విభీషణుడు, యువరాజగు అంగదుడు, జాంబవంతులను కలిగి, మధ్యన నల్ల కలువవంటి కోమలకాంతితో శ్యామవర్ణము కలిగిన శ్రీరాముని భజించుచున్నాను. (1) అని ప్రార్థించిన పిదప ఆదికవి శ్రీ వాల్మీకిమహర్షి శ్రీమత్ ఆనంద రామాయణము నందలి విషయములను వివరించుచున్నారు. మొదటిదియగు సారకాండములో రావణ సంహారము మొదలగు విషయములును, రెండవదియగు యాత్రాకాండమున బ్రాహ్మణ వర్యుని మాటననుసరించి సీతతో చేసిన తీర్థయాత్రాది విషయములును, మూడవది యగు యాగకాండమున అయోధ్యలో దశాశ్వమేధ యాగము మొదలగు విషయము లును, నాలుగవదియగు విలాసకాండమున సీతతో వినోదయాత్రలును, అయిదవది

యగు జన్మకాండములో స్త్రీ, పుత్ర గ్రహణాదికమును, ఆరవదియగు వివాహ కాండమున కోదండ్రకొరకు తిరుగుటయును, ఏడవదియగు రాజ్యకాండమున రాజ్య సంరక్షణాది విషయములును, ఎనిమిదివదియగు మనోహరకాండమున శ్రీరామ అర్చనాది విషయములును, తొమ్మిదవదియగు పూర్ణకాండమున సీతాదేవితో వైకుంఠ ధామమునకు వెళ్ళుటయును చెప్పబడినది.

అని ఇట్లు శ్రీ పార్వతీ పరమేశ్వర సంవాదరూపమున ఉన్న ఈ కథ ప్రారంభింపబడుచున్నది.

ఒకానొకరోజు శ్రీరామభక్తి పరాయణయైన పార్వతీదేవి కైలాసాధిపతియగు శ్రీ పరమేశ్వరునితో (3) ఓ పరమేశ్వరా! ఇప్పటివరకు మీరు నాకు ఎన్నో పురాణములు చెప్పియున్నారు. అయినను నాకు ఎంతో ఆనందమును కలిగించు శ్రీరామచంద్రుని ఆవిర్భావము మొదలు, వారి దివ్యచరిత్రను చెప్పవలసినదిగా కోరుచున్నాను," అనగా, శ్రీ పరమేశ్వరుడు ఇట్లు చెప్పనారంభించెను. (4)

**కథయస్వాధునా దేవ మమ ప్రీతివర్ధనమ్ ।**
**ఆనందాయకం కర్మ రఘువీరేణ యత్కృతమ్ ॥** 5

**శ్రీ శివ ఉవాచ**
**సమ్యక్ పృష్టం త్వయా కాన్తే రామచంద్రకథానకమ్ ।**
**కథయామి సవిస్తారం మహామంగళకారకరమ్ ॥** 6

**ఆదినారాయణాద్బ్రహ్మాఽ భూన్మరీచిర్విధేః సుతః**
**మరీచేః కశ్యపః పుత్రస్తత్సుతః సూర్య ఉచ్యతే ॥** 7

**సూర్యపుత్రః శ్రాద్ధదేవో మనుర్వైవస్వతస్త్వితి ।**
**స ఏవ ప్రోచ్యతే తస్యేక్ష్వాకుః పుత్రః ప్రతాపవాన్ ॥** 8

**ఇక్ష్వాకోస్తు వికుక్షిర్హి శశాదశ్చ స ఏవ హి ।**
**వికుక్షేస్తు కకుత్స్థశ్చ స ఏవాత్ర పురంజయః ॥** 9

**స ఏవోక్తశ్చేంద్రవాహః కకుత్స్థనృపతేః సుతః ।**
**అనేనాస్తస్య పుత్రోఽ భూద్విశ్వరంధిశ్చ తత్సుతః ॥** 10

**చంద్రశ్చంద్రస్య పుత్రోఽ భూద్యువనాశ్వః ప్రతాపవాన్ ।**
**శావస్తో యువనాశ్వస్య శావస్తస్య సుతో మహాన్ ॥** 11

శివుడు చెప్పుచున్నాడు, "ఓ మనోహరిణీ! చక్కగా అడిగితివి. మహా మంగళ ప్రదమగు శ్రీరామచంద్రుని కథను విస్తారముగ చెప్పెదను వినుము." (5,6)

ఆదినారాయణమూర్తినుండి బ్రహ్మపుట్టెను. బ్రహ్మకుమారుడు మరీచి మహర్షి, అతనికుమారుడు కశ్యపుడు, అతని కుమారుడు సూర్యుడు. (7), సూర్యునికుమారుడే



యముడు. అతనే వైవస్వతమనువు. మనుపుత్రుడే ఇక్ష్వాకురాజు. (8) ఇక్ష్వాకు కుమారుడే వికుక్షి. ఇతనిని శశాదుడనికూడా అంటారు. ఇతనికుమారుడే పురంజయుడను కకుత్స్థ మహారాజు. (9) ఇతనికి ఇంద్రవాహుడని కూడా పేరు గలదు. వీని కుమారుడు విశ్వరంధి అనేనుడు. (10) అనేనుని పుత్రుడు చంద్రుడు. చంద్రుని కుమారుడు యువనాశ్వుడు. ఇతనికుమారుడు శావస్తుడు.

**స్వామి అనుభవానంద వారి బ్రహ్మానుభూతి అను గ్రంథము నుండి**

నా మిత్రులు ఒకాయన ఒక పత్రికయొక్క సంపాదక విభాగములో పని చేసెడివారు. ఆయన గొప్ప విద్వాంసులు. సదాచారి. సాధారణముగా ఆయన ఆరోగ్యము కూడ చక్కగా నుండెడిది. ఆయన ఒకనాడు ఆఫీసులో పని చేయుచుండిరి. ఆ ఊరిలోని ఆసుపత్రిలో పనిచేసే సివిల్ సర్జను ఆయనను కలుసుకొనుటకు వచ్చెను. కొంత సంభాషణ అయిన తరువాత ఆ వైద్యుడు నా మిత్రుని పరీక్ష చేసి ఊపిరితిత్తులు చెడినవనియు, క్షయవ్యాధి లక్షణములు కొద్దిగా ఉన్నవనియు చెప్పెను. ఆ డాక్టరు వెళ్ళిన మరుక్షణమే ఆయన ఆఫీసు పనిని విడిచిపెట్టి, మంచముపై పరుండెను. తరువాత ఆయనను ఎందరో వైద్యులు పరీక్షించి, చికిత్సను చేసిరి. కాని, ప్రయోజనమేమియు లేకుండెను. ఆఖరుగా ఆ ఊరి ఆసుపత్రిలోని సివిల్ సర్జను కంటె గొప్ప డాక్టరును పిలిపించిరి. ఆయన రకరకముల పరీక్షలను చేసి, ఎవరైనా వైద్యుడు ఈయన శరీరములో క్షయవ్యాధి ఉన్నదని నిర్ధారించినచో, నేనీనాటినుండి వైద్యవృత్తికి తిలోదకములిచ్చెదనని చెప్పెను. అంతేగాక, క్షయవ్యాధి లేదని ఇంకనూ పలువిధములుగా నచ్చజెప్పెను. వ్యాధి ఏమియు లేదు అనే విశ్వాసము నా మిత్రునకు కలిగెను. అదేరోజు నుండి ఆయన మరల ఆఫీసుకు వెళ్ళి పూర్వములో వలెనే తన పనిని తాను చేసుకొనమొదలిడెనని వేరుగా చెప్పనక్కరలేదు.

ఈ రోజులలో స్థూల శరీరము కంటె అధికముగా రోగములు సూక్ష్మశరీరమునకు వచ్చుచున్నట్లు కనబడును. దీనికి కారణమేమనగా, జనులు బాహ్యశరీరమునకు భోజనము, వస్త్రము, సుగంధతైలము, స్నో, పౌడరు మొదలగు వాటితో ఏవిధముగా పోషణను, అలంకారమును సమకూర్చుటయందు లగ్నమగుచున్నారో, ఆ విధముగా లోపలి శరీరము, అనగా మనస్సును గురించి పట్టించుకోరు. పాపం, ఆ మనస్సు తిండితిప్పలు లేక నగ్నముగా, ఎండిపోయి, కళ లేనిదై, ఏడుస్తూ, కల్పనలను చేసుకుంటూ, పిచ్చిదానివలె ఇటునటు పరిభ్రమిస్తూ ఉంటుంది. అది అల్పసారము (అల్పమగు పోషణ గలది), అల్ప ధృతి (అల్పమగు ధైర్యము గలది). అల్పశక్తి మరియు అల్పప్రాణము అయిపోయినది. చిన్న చిన్న విషయాలకు కూడ కంగారుపడుతూ ఉంటుంది. శరీరమునకు చిన్న దెబ్బ తగులగానే, టిటనస్ భూతము తలపై నాట్యమాడును. శరీరముపై చిన్నకాయ లేవగానే, అది విషపూరితమేమో యను భ్రాంతి దుఃఖమును వందరెట్లు చేయును. దీనికి కావలసినది శారీరకచికిత్స కాదు; మానసిక చికిత్స. మనమనస్సు తన శుద్ధస్వరూపమునందు లేదా భగవంతుని చింతనమునందు లగ్నమై, తన స్వరూపనిష్ఠయందు లేదా భగవద్విశ్వాస మునందు దృఢముగా నున్నచో, సంసారదుఃఖముయొక్క గంధము కూడ దగ్గరకు రాదు.

# గురువాచక కోవై

**మూలం : మురుగనార్** **వివరణ : సాయికృష్ణ**

**(గత సంచిక తరువాయి)**

## గురుపూజ

**సరిగా అర్థము చేసికొన్నచో, అంతరంగిక భక్తులు తమ గురువు పట్ల బాహ్యమున వినయ విధేయతలు ప్రదర్శించెడి ఆచారము, భార్య తన భర్త పట్ల బాహ్యమున చూపెడి గౌరవము వంటిది. గురువు తన శిష్యులను తనవారినిగా స్వీకరించియున్నాడు కదా!**

భగవాన్, శాస్త్రాలు ఇలా చెబుతున్నారు. శిష్యులు ఎంత ఉన్నతి చెందినా, ఆత్మానుభవము పొందినప్పటికి కూడ గురువు వద్ద అద్వైతాన్ని ప్రదర్శించకూడదు. గురువు దగ్గర శిష్యుడు ఎప్పుడూ వినయంగా, విధేయతగా ఉండాలి. గురువు చెప్పిన ఆజ్ఞలను పాటించాలి. ఉదాహరణకు, భార్యాభర్తలు ఏకాంతంగా ఉన్నప్పుడు ఒకటిగానే ఉంటారు. అప్పుడు వారిలో ఎక్కువ తక్కువలు ఉండవు. నలుగురిలో వ్యవహరించేటప్పుడు భార్య తన భర్తని గౌరవంగా, మర్యాదగా చూస్తుంది. అలాగునే శిష్యునికి అంతరంగంలో తనకూ గురువుకూ భేదభావం లేకపోయినప్పటికీ, గురువు యొద్ద వినయవిధేయతలతో ఉండాలి. ఎక్కడైనా అద్వైతమును ప్రదర్శించవచ్చును కాని గురువు వద్ద మాత్రం అద్వైతాన్ని ప్రదర్శించకూడదని శాస్త్రం చెప్పింది. మురుగనార్ ఇలా అన్నారు; గురువుకు శిష్యుని ఎడల ఎటువంటి భావం ఉండదు. కాని శిష్యుడు మాత్రం గురువు ఎడల వినయ విధేయతలు కలిగి ఉండాలి. గురువు శిష్యుని అహంకారాన్ని మింగేస్తాడు. అప్పుడు శిష్యునికి అద్వైతానుభవం కలుగుతుంది. అయినా గురువు వద్ద మర్యాదగా ప్రవర్తిస్తుండాలి. గురువుకు మాత్రం తనకు శిష్యునికి భేదం ఉండదు.

**ఉజ్వలమైన సత్యజ్ఞాన జ్వాలగా వెలుగు సద్గురు చరణ ధ్యానాభ్యాసగుణ సముపేతులైనవారికి, వారి భక్తి కారణముగా సకల దుఃఖనివృత్తి, పరమేశ్వరానుగ్రహ ప్రాప్తిఅయి, తద్వారా వారి మనస్సులు నిర్మలమగును; వారు సత్య జ్ఞానమును పొందుదురు.**

శిష్యులలో సత్వగుణము పెరిగి, రజోతమోగుణములు నశించినపుడు వారు సద్గురువుయొక్క చరణములను తమ హృదయములో నిలుపుకుంటారు. గురువు మాటలు, ప్రవర్తనతో శిష్యులు ఉత్తేజితులయినపుడు, వారి భక్తికారణముగా, దుఃఖము నశించి, మనసుశుద్ధమయి, గురువు, భగవంతుని అనుగ్రహముకలుగుతుంది. అప్పుడువారిమనస్సులు నిర్మలమై జ్ఞానాన్ని పొందుతారు. ఆత్మానుభవం పొందుతారు.

**ఈశ్వరుడే అయిన సద్గురు చరణములే తమకు అనన్యశరణములని నమ్మి**



**జీవించెడి పరమ సౌభాగ్యమబ్బిన వారిలో తాము శివపదసాయుజ్యమును పొంద వలయునన్న తీవ్రవాంఛ పెంపొందును. ఆ భక్త్యాతిశయము స్వయముగా జ్ఞానాగ్నియై అనాత్మకు చెందిన మిథ్యా ప్రత్యయములన్నింటిని సమూలముగా దహించివేయును.**

నా గురువు ఈశ్వరుడే అనే విశ్వాసము శిష్యులకు సాధకులకు ఉండాలి. భగవంతుడే ఈ మానుషరూపములో ప్రత్యక్షమై నాకు బోధ చేస్తున్నాడనే పరిపూర్ణ మయిన విశ్వాసం ఉండాలి. గురువుకు సంపూర్ణ శరణాగతి చెందాలి. అప్పుడు వారిలో (సాధకులలో) సత్వగుణం పెరిగి, తమోరజోగుణములు నశించి, వారి (గురువు)లో భగవంతుని చూడాలి, భగవంతునిలో ఐక్యమవాలనే తీవ్రవాంఛ కలుగు తుంది. సాధన, అవగాహన ద్వారా భక్తి పెరుగుతుంది. నేను భగవంతునిలో ఐక్యమగుట తప్ప మరో కోరిక లేదనే భావం అతిశయిస్తుంది. పెంపొందిన ఆ భక్తే, భగవంతుని దయవలన సాధకునిలో జ్ఞానఅగ్నియై అహంకారాన్ని నశింప చేస్తుంది. మనస్సులో ఉన్న అహంకారము యొక్క ప్రత్యయములు (నేను, నావారనే ఆలోచనలు) పరిపూర్ణంగా అణగితేనే భగవంతునిలో ఐక్యం అవుతారు. పెరిగిన భక్తియే అగ్నిగా మారి అహంకారాన్ని సమూలంగా దగ్ధం చేస్తుంది.

**"నీవు నన్ను శరణుజొచ్చినచో, నేను నీకు ద్వివిధ కర్మబంధము నుండి విముక్తిని ప్రసాదించెదను," అని స్వయముగా కరుణాసాగరుడు అయిన శ్రీకృష్ణ భగవానుడు, తనకును, మనకును నడుమ అర్జునుని మధ్యస్థునిగా చేసికొని ప్రకటించి మన అందరిని తనను శరణు వేడవలసినదని కోరుచున్నాడు.**

శ్రీకృష్ణభగవానుడు భగవద్గీతలో ఇలా అన్నాడు. ప్రపంచంలో మాయచేసేవారి (ఇంద్రజాలికుల) మాయక్షణికం. నీకు అది మాయ అని తెలుస్తూనే ఉంటుంది. కాని నామాయ నీకు ఎప్పటికీ మాయ అని తెలియదు. నా అనుగ్రహంవల్లే నీవు మాయని తెలుసుకో కలుగుతావు. నీ మాయ త్రిగుణాల ద్వారా పనిచేసి నిన్ను ముప్పుతిప్పలు పెడుతుంది. నన్ను (భగవంతుడు, గురువును) ఎవరైతే శరణు పొందుతారో వారు మాయ నుండి విముక్తులవుతారు. 'జ్ఞాని నేను ఒక్కటే' అని శ్రీ భగవానుడు స్వయంగా చెప్పాడు. అజ్ఞానము నశించి జ్ఞానం కలగాలంటే నన్ను (భగవంతుని) ఒక్కడినే శరణు పొందమని బోధించాడు. అన్ని ధర్మాలను వదలివేయడ మంటే కర్మలను విడిచిపెట్టడంకాదు. మన ధర్మం ప్రకారం, ఎటువంటి మీమాంస లేకుండ మనకర్మలను చెయ్యాలి. ఏ పని చేసినా భగవంతునికి సమర్పించు. నీపాపము లన్నిటినుండి నిన్ను విడిపించి నీకు నేను మోక్షమును ఇస్తాను. మనకు మోక్షము రావాలంటే గురువు, భగవంతునికి సంపూర్ణ శరణాగతి పొందాలి. అప్పుడు మాయ మనకు మోక్షానికి దారిని ఇస్తుంది. శ్రీకృష్ణుడు శరణు పొందమన్నది తన భౌతిక రూపానికి కాదు. నేను ఆత్మను, సర్వవ్యాపకమయిన ఆత్మను, ఈ రూపాన్ని కాను. అన్ని ప్రాణులలో నేను ఉన్నాను అన్నాడు భగవానుడు. ఆ ఆత్మకి శరణాగతి చెందాలి.

నేను అనే పదానికి అర్థం ఆత్మ. జ్ఞాని (ఆత్మానుభవం పొందినవారు) ఈ ప్రపంచాన్ని తనకంటె వేరుగా చూడడు. శ్రీకృష్ణునివి, జ్ఞానివి భావములు ఒక్కటే.

**సద్గురు చరణపూజ, అనంతయుగములనుండి ప్రోగైయున్న వాసనాద్వయమును ఒక్కుమ్మడిగా నశింపచేయగలదు. మన హృదయములయందు జ్ఞానోదయమగునట్లు చేయగలదు. మనలో గూడుకట్టుకొనియున్న, చెప్పనలవికాని, అజ్ఞానము యెడలగల భీతిని పోగొట్టగలదు. భక్తితో, శ్రద్ధతో ఒనర్చెడి ఆ గురుచరణ పూజయే తీవ్రవైరాగ్యశీలురైన ఉత్తమభక్తులకు యోగ్యమయిన మంత్రము.**

మన మనస్సులలో అనేక జన్మలనుండి మంచివాసనలు, చెడ్డవాసనలు పేరుకొని గూడు కట్టుకొనిపోయినవి. వానిని పోగొట్టుకోవాలంటే, మన హృదయములో నిరంతరము జ్ఞానగురువు చరణములను పూజించాలి. మనము సద్గురు చరణసేవ శ్రద్ధాభక్తులతో చేస్తూవుంటే మన హృదయంలో జ్ఞానం కలుగుతుంది. మోక్షకాంక్షగలవారికి గురువు మాటలు చక్కగా అర్థమవుతాయి. వైరాగ్యం ఎంత ఎక్కువగా వుంటే గురుబోధ అంత ఎక్కువగా అర్థం అవుతుంది. వారు గురువు విలువ తెలుసుకొని గురుపాదములను ఆశ్రయించి జ్ఞానాన్ని, ఆత్మ అనుభవాన్ని పొందుతారు. ఉత్తమభక్తి గలవారికి, సాధకులకు గురుపూజ ఒక్కటే మంత్రము, గురుపాదములను నిత్యము స్మరించుటే. **(సశేషం)**

## పరమార్థ వినోదములు

శ్రీకృష్ణభగవానులొక్కనాడొక భక్తురాలి గృహంబునకుఁబోయెను. ఆ భక్తాగ్రేసరి శ్రీకృష్ణుని దర్శనంబుచే ఆనందభరితురాలై యేదైన ఫలహారము స్వామికి నియ్యఁదలచి యేమియుఁగానక తుదకుఁగొన్ని యరటిపండ్లను నొకగూటిలోఁగాంచి చిత్తమంతయు నచ్యుతుని మీఁద నుండుటచే నొడలెఱుంగక, యా పండ్లను వొలిచి తోళ్ళను తినిపించుచు గుజ్జును బాఱవేయుచుండెను. ఆ కరుణాసముద్రుడు చిరునగవుతో నా తోళ్ళను భక్షించుచుండెను. ఇంతలో నా భక్తురాలు తన యజ్ఞానమును దెలుసుకొని తానుజేసిన యపరాధమునకు మిక్కిలి చింతించి మిగిలిన పండ్లు వొలిచి యతిజాగ్రత్తతోఁదోళ్ళు పాఱవైచి గుజ్జును కృష్ణస్వామినోటఁబెట్టగా నా మహానుభావుడు దానిని గొంచెము చప్పరించి తుబుక్కున నేలపై నుమిసెను. అప్పుడా భక్తురాలు దీనురాలై "హే దేవాదిదేవా! నేనేమి యపరాధము చేసితి? తోళ్ళను బెట్టినపుడు తాము చక్కగ భుజించి గుజ్జును బెట్టినపుడేల స్వీకరింపకుంటిరి?" అని యడుగ నా మహానుభావుడు "ఓ భక్తాగ్రేసరీ! నీవుతోళ్ళను బెట్టినపుడు నీ చిత్తమంతయు నా యందే యుండెను. గుజ్జుబెట్టినపుడు నీకు జిత్తచాంచల్యము గలిగి నీ మనస్సు కొంతపండ్లయందును, గొంత తోళ్ళయందును, గొంత నీ దేహ మందును, గొంతమాత్రము నాయందును నిట్లు చెదరియున్నది. పూర్ణచిత్తముతో నాకర్పణచేసినది తృణమైననునాకు మిక్కిలి ప్రీతికరమని హితోపదేశము చేసెను.



# ధర్మపరిరక్షణకు నాలుగు పీఠాలు

**వాడ్రేవు శారద**

## ధర్మమును వర్థిల్ల చేయుటమే సంన్యాస ధర్మము

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల ప్రావిర్భావమునకు ముందు హిందూ ధర్మము ఆచరణలో తొట్రుపడింది. అందులో సంన్యాశాశ్రమము చులకనగా చూడబడింది. శ్రీ ఆదిశంకరాచార్యులు తమ చిన్నవయసులోనే ఆసేతు హిమాచలము పాదచారియై సంచరించి హిందూధర్మాన్ని పునరుద్ధరించారు. హిందూ ధర్మపరిరక్షణకై దేశం నలుదిక్కులా నాలుగు పీఠాలు స్థాపించారు. తమ శిష్యులలో ముఖ్యులను వాటికి అధిపతులుగా, ఆచార్యులుగా నియమించారు. వారందరూ సంన్యాసులు. వారి సంప్రదాయమే నేడు దేశంలో పలురకాల సాంప్రదాయాలతో, పేర్లతో వ్యవహరించబడుతోంది, శ్రీ శంకరాచార్యులవారు పీఠాలను నాలుగింటినీ ధర్మ ప్రచారం కొరకు స్థాపించారు. నాలుగువేదాలలో ఉన్న ధర్మాలు ప్రచారం అవడానికి ఒక్కొక్క పీఠానికి ఒక్కొక్క వేదం అప్పగించారు.

శ్రీ ఆదిశంకరాచార్యులవారు భారతదేశంలో నాలుగు దిక్కుల నాలుగు ఆమ్నాయములు (పీఠములు, మఠములు) నెలకొల్పారు. గోవర్ధనమఠం, శృంగేరీ మఠం, శారదామఠం, జ్యోతిర్మఠం అని పిలువబడుతున్నాయి. ఈ నాలుగు మఠాలకు నాలుగు మహావాక్యాలను ఆదర్శంగా విధించారు.

భారతదేశానికి తూర్పున (పూర్వ ఆమ్నాయము) పురిలో గోవర్ధనమఠం విలసిల్లుతున్నది. ఇది పురుషోత్తమ క్షేత్రంగా పిలువబడే జగన్నాథుని నిలయమయిన పురీక్షేత్రమే పూర్వ ఆమ్నాయము. ఇక్కడ వారు భోగవార సాంప్రదాయమును అనుసరిస్తారు. ఇచ్చటి దేవుడు జగన్నాథుడు. విమలాదేవి అమ్మవారు. వీరు ఋగ్వేదం అనుసరిస్తారు. ఐతరేయోపనిషత్ ఆచరణం. వీరి మహావాక్యం **"ప్రజ్ఞానం బ్రహ్మ".** ఈ సాంప్రదాయములో బ్రహ్మాచారులను **ప్రకాశకులు** అంటారు. ప్రకాశం అద్వితీయమైనది. ప్రజ్ఞానమునకు ప్రకాశమునకు ఏకరూపత్వమున్నది. వీరు వనాలలో అరణ్యాలలో నివసిస్తూ ఉంటారు. వనం, అరణ్యం శాంతి ఇచ్చేవి అగుటవలన అవి అద్వితీయముగాను, ప్రకాశాన్ని ఇచ్చేవిగాను ఉంటాయి. ఈ మఠమునకు ప్రథమాచార్యులు శంకరాచార్యులవారి ప్రియశిష్యులు హస్తమలక మహాభాగులు. వీరి పూర్వనామము పృధివీధరుడు. ఈ సాంప్రదాయములోని సంన్యాసులు

**పరమహంస** కోటి విభాగానికి చెందినవారు. ఇందు వానప్రస్థాశ్రమము నుండి సంన్యసించినవారు ఉంటారు. ఈ సంన్యాసుల నామము చివర వన, అరణ్య అనే పదాలు ఉంటాయి. ప్రస్తుత పీఠాధిపతి స్వామి నిశ్చలానంద సరస్వతి.

రెండవది దక్షిణ ఆమ్నాయము. ఇది దేశానికి దక్షిణదిక్కులో ఉంది. ఇది కర్ణాటక రాష్ట్రంలోని చిక్క మగళూరు జిల్లాలో ఉన్నది. శృంగేరీలోని శారదాపీఠముగా ప్రసిద్ధి చెందినది. శృంగగిరి అని కూడా వ్యవహరించబడేది. వీరు భూరివారి సాంప్రదాయము వారు. దీని క్షేత్రము రామేశ్వరము. ఇక్కడి దేవుడు ఆదివరాహమూర్తి. అమ్మవారు శారదామాత. వీరు యజుర్వేదం పాటిస్తారు. బృహదారణ్యకోపనిషత్ అనుసరణీయం. వీరి మహా వాక్యం **"అహం బ్రహ్మాస్మి".** బ్రహ్మకు చైతన్యమునకు ఏకరూపత్వమున్నది. చైతన్యము చిద్రూపానికి సంకేతము. ఈ శాఖలో బ్రహ్మచారులను **చైతన్య** అంటారు. ఈ సంప్రదాయకులకు **పురి, సరస్వతి, భారతి** అనునవి పేర్లు. పురి, సరస్వతి, భారతి అనునవి విజ్ఞానమును తెలిపేవిగా ఉన్నాయి. ఈ పీఠము తొలి ఆచార్యులు సురేశ్వరాచార్యులు. పూర్వనామములు విశ్వరూప, మండన మిశ్రుడు. ఈ సాంప్రదాయము సంన్యాసులు **బహూదక** కోటిలోనివారు. వీరు బ్రహ్మచర్యాశ్రమము నుండియే సంన్యాసము లోనికి ప్రవేశిస్తారు. ప్రస్థుత పీఠాధిపతి శ్రీ భారతీతీర్థస్వామి.

మూడవది పశ్చిమామ్నాయము. భారతదేశమునకు పశ్చిమములోని గుజరాత్ రాష్ట్రంలోని ద్వారక. ఈ మఠమును కాశికాపీఠము అంటారు. ఈ పీఠములోనివారిది కీటవార సాంప్రదాయము. వీరిని **ఆశ్రమ, తీర్థులుగా** అంటారు. ఈ మఠం ద్వారకా క్షేత్రములో ఉన్నది. సిద్ధేశ్వరుడు దేవుడు. భద్రకాళీదేవి అమ్మవారు. వీరి వేదం సామవేదం. చాందోగ్యోపనిషత్‌ను అనుసరిస్తారు. వీరి మహావాక్యం **"తత్వమసి"** స్వరూప-స్వరూపతత్వం;త్వ= పదార్థం. సద్రూపం, స్వరూపానికి ఏకరూపత్వమున్నది. తీర్థం, ఆశ్రమం పుణ్యాన్ని ఇచ్చేవి కాబట్టి అవి స్వరూపం యొక్క సత్తాను అంటే అస్థిత్వాన్ని తెలిపేవిగా ఉన్నాయి. శ్రీ పద్మపాదాచార్య భాగులు మొదటి పీఠాధిపతులు. వీరి పూర్వనామం సనంద. ఈ విభాగంలోని సంన్యాసులను **కుటీచకులు** అంటారు. వీరు గృహస్థాశ్రమము నుండి సంన్యాసాశ్రమములోనికి వస్తారు. ఈ విభాగంలోని బ్రహ్మచారులను **స్వరూపగా** అంటారు. ఈ మఠము ప్రస్తుతాధిపతి శ్రీ స్వరూపానంద సరస్వతి. వీరి అనంతరము సదానంద సరస్వతి.

నాలుగవది ఉత్తరామ్నాయము. ఇది మనదేశానికి ఉత్తరప్రాంతములోని



ఉత్తరాఖండ్‌లోని చమోలిజిల్లాలోని జోషిమత్‌లో జ్యోతిర్మఠంగా స్థాపించబడినది. వీరికి ఆనందవార సాంప్రదాయము. వీరు **గిరి, పర్వతి, సాగర** సంన్యాసనామములతో తెలియబడుతూ ఉంటారు. దీని క్షేత్రం బదరికాశ్రమము. నారాయణుడు దేవుడు. అమ్మవారు పూర్ణగిరిదేవి. వీరి వేదం అథర్వవేదము. మాండూక్యోపనిషత్ అనుసరణీయము. వీరి మహావాక్యం **"అయమాత్మాబ్రహ్మ".** ఆనంద-ఆనంద తత్వము. ఆత్మకు, ఆనందమునకు ఏకరూపత్వమున్నది. బ్రహ్మచారులను **ఆనందు**లుగా వ్యవహరిస్తారు. గిరి, పర్వత, సాగరాలు ఆనందమును ఇచ్చేవి కావటము వలన అవి ఆనందమును తెలిపేవిగా ఉన్నాయి. ఈ మఠానికి ప్రథమాచార్యులు శ్రీ తోటక మహాభాగులు. వీరి పూర్వనామము ఆనందగిరి. ఈ సాంప్రదాయము వారు **హంస** కోటి సంన్యాస విభాగము వారు. వీరు గురుకులం నుండి కాక, నేరుగా సంన్యాశాశ్రమములోనికి ప్రవేశించినవారు. శ్రీ స్వరూపానంద సరస్వతి స్వామివారి అనంతరం అవిముక్తేశ్వరానంద స్వామివారు ప్రస్తుత పీఠాధిపతి.

ప్రతీపీఠంలోను చంద్రమౌళీశ్వర స్ఫటిక లింగాలను శ్రీ శంకరాచార్యుల వారు ప్రతిష్ఠించారు. సంన్యాసుల విభాగములు నాలుగు కోటవారము, భోగవారము, ఆనందవారము, భూరివారము. భూతదయ, జీవులను విషయవాంఛల నుండి నివారించుట, భోగవిలాసములనుండి జనులను నివారించుట, వస్తు, వాహన వైరాగ్యము ఈ విభాగముల లక్షణములు.

సంన్యాసులలో ఆరు రకములు వారు ఉన్నారు. కుటీచక, బహూదక, హంస, పరమహంస, అవధూత, తురియాతీత. వీరుకాక నాగసంప్రదాయము, ఉద్ధాన సంప్రదాయము. వైరాగ్య సంద్రాయముల వారుకూడా ఉన్నారు. వీరు మిగతా సంప్రదాయకులతో కలవరు.

మన జీవనగమనంలో ఎదురయ్యే సంన్యాసుల నామముల వెనుక ఇంత చరిత్ర ఉన్నది. అందరినీ ఒకేవిధముగా చూడక సంన్యాసనామములోని అర్థముతో చూచిన వారి సాంప్రదాయము అర్థమవుతుంది కదా!

**(శ్రీ సిద్ధానందదగిరి స్వామివారి సహకారముతో)**

బాహ్యదర్శనములెంత తరచుగ కల్గినను నీ తృష్ణను చల్లార్చలేవు. నీ హృదయాంతర్వర్తియైన శాశ్వతమైన ఆత్మతో పరమసన్నిహితుడవై అమృతత్త్వ సుధాధారను పానము చేయుము. - **శ్రీ పప్పా రామదాసు**

# శ్రీ తులసీ సర్వస్వము

జి.వి.యస్.సుబ్రహ్మణ్యశాస్త్రి

## VIII అధ్యాయము

### అధాంగపూజా

| | |
|---|---|
| విష్ణుప్రియాయై నమః | పాదౌ పూజయామి |
| రంభోర్వ్యై నమః | ఊరూ పూజయామి |
| క్షీరాబ్ధితనయాయైనమః | కటిం పూజయామి |
| సకలసురపూజ్యాయై నమః | నాభిం పూజయామి |
| ఇందిరాయై నమః | ఉదరం పూజయామి |
| బృందావనవాసిన్యై నమః | వక్షఃస్థలం పూజయామి |
| మహాలక్ష్మ్యై నమః | స్తనే పూజయామి |
| పద్మహస్తాయై నమః | హస్తౌ పూజయామి |
| సుముఖాయై నమః | ముఖం పూజయామి |
| రమాయై నమః | లలాటం పూజయామి |
| ఇందుసోదర్యై నమః | శిరః పూజయామి |
| శ్రీతులస్యై నమః | సర్వాణ్యంగాని పూజయామి |

### శ్రీ తులసీఅష్టోత్తర శతనామపూజా

### అథ శ్రీతులసీఅష్టోత్తర శతనామావళిః

ప్రతి నామమునకు మొదట "ఓం" అనియు చివర "నమః" అనియు అనుచుండవలెను.

### అష్టోత్తరశతనామములు

1. ఓం శ్రీ తులసీదేవ్యై నమః
2. ఓం సఖ్యై నమః
3. ఓం శ్రీభద్రాయై నమః
4. ఓం మనోజ్ఞానపల్లవాయై నమః
5. ఓం పురందరసతీపూజ్యాయై నమః
6. ఓం పుణ్యదాయై నమః
7. ఓం పుణ్యరూపిణ్యై నమః
8. ఓం జ్ఞానవిజ్ఞానజనన్యై నమః
9. ఓం తత్వజ్ఞానస్వరూపిణ్యై నమః
10. ఓం జానకీదుఃఖశమన్యై నమః



11. ఓం జనార్దనప్రియాయై నమః
12. ఓం సర్వకల్మషసంహర్త్రై నమః
13. ఓం స్మరకోటిసమప్రభాయై నమః
14. ఓం పాంచాలీపూజ్యచరణాయై నమః
15. ఓం పాపారణ్యదవానలాయై నమః
16. ఓం కామితార్థప్రదాయై నమః
17. ఓం గౌరీశారదాసంసేవితాయై నమః
18. ఓం వందారుజనమందారాయై నమః
19. ఓం నిలింపాభరణాసక్తాయై నమః
20. ఓం లక్ష్మీచంద్ర సహోదర్యై నమః
21. ఓం సనకాదిమునిధ్యేయాయై నమః
22. ఓం కృష్ణానందజనయిత్ర్యై నమః
23. ఓం చిదానందస్వరూపిణ్యై నమః
24. ఓం నారాయణ్యై నమః
25. ఓం సత్యరూపాయై నమః
26. ఓం మాయాతీతాయై నమః
27. ఓం మహేశ్వర్యై నమః
28. ఓం శుభప్రదాయై నమః
29. ఓం వదనచ్ఛవివినిర్ధూతరాకాపూర్ణనిశాకరాయై నమః
30. ఓం రోచనాపంకతిలకలసన్నిటలభాసురాయై నమః
31. ఓం శుద్ధాయై నమః
32. ఓం పల్లవోష్ఠ్యై నమః
33. ఓం పద్మముఖ్యై నమః
34. ఓం ఫుల్లపద్మదళేక్షణాయై నమః
35. ఓం చాంపేయకలికాకారనాసాదండవిరాజితాయై నమః
36. ఓం మందస్మితాయై నమః
37. ఓం మంజులాంగ్యై నమః
38. ఓం మాధవప్రియభామిన్యై నమః
39. ఓం మాణిక్యకంకణాకారాయై నమః
40. ఓం మణికుండలమండితాయై నమః
41. ఓం ఇంద్రసంపత్కర్యై నమః
42. ఓం శక్త్యై నమః

43. ఓం ఇంద్రగోపనిభాంశుకాయై నమః
44. ఓం క్షీరాబ్ధితనయాయై నమః
45. ఓం క్షీరసాగరసంభావయై నమః
46. ఓం శాంతికాంతిగుణోపేతాయై నమః
47. ఓం బృందానుగుణసంపత్త్యై నమః
48. ఓం పూతాత్మికాయై నమః
49. ఓం పూతనాదిస్వరూపిణ్యై నమః
50. ఓం యోగిధ్యేయాయై నమః
51. ఓం యోగానందవిదాయై నమః
52. ఓం చతుర్వర్గప్రదారామాయై నమః
53. ఓం చతుర్వర్గైక పావనాయై నమః
54. ఓం త్రిలోకజనన్యై నమః
55. ఓం గృహమేధి సమారాధ్యాయై నమః
56. ఓం సదనాంగణపావనాయై నమః
57. ఓం మునీంద్రహృదయావాసాయై నమః
58. ఓం మూలప్రకృతిసంజ్ఞకాయై నమః
59. ఓం బ్రహ్మరూపిణ్యై నమః
60. ఓం పరంజ్యోతిషే నమః
61. ఓం వాఙ్మానసగోచరాయై నమః
62. ఓం పంచభూతాత్మికాయై నమః
63. ఓం పంచకాలాత్మికాయై నమః
64. ఓం యోగచ్యుతాయై నమః
65. ఓం యజ్ఞరూపిణ్యై నమః
66. ఓం సంసారదుఃఖశమన్యై నమః
67. ఓం సృష్టిస్థిత్యంతకారిణ్యై నమః
68. ఓం సర్వప్రపంచనిర్మాత్ర్యై నమః
69. ఓం వైష్ణవ్యై నమః
70. ఓం మధురస్వరాయై నమః
71. ఓం నిరీశ్వరాయై నమః
72. ఓం నిర్గుణాయై నమః
73. ఓం నిత్యాయై నమః
74. ఓం నిరాటంకాయై నమః



75. ఓం దీనజనపాలనతత్పరాయై నమః
76. ఓం రణత్కింకిణీజాలరత్నకాంచీలసత్కట్యై నమః
77. ఓం చలన్మంజీరచరణాయై నమః
78. ఓం చతురాననసేవితాయై నమః
79. ఓం అహోరాత్రకారిణ్యై నమః
80. ఓం ముక్తాహారభరాక్రాంతాయై నమః
81. ఓం ముద్రికారత్నభాసురాయై నమః
82. ఓం సిద్ధిప్రదాయై నమః
83. ఓం అమలాయై నమః
84. ఓం కమలాయై నమః
85. ఓం లోకసుందర్యై నమః
86. ఓం హేమకుంభకుచద్వయాయై నమః
87. ఓం లసితకుంభద్వయాయై నమః
88. ఓం చంచలాయై నమః
89. ఓం లక్ష్మ్యై నమః
90. ఓం శ్రీకృష్ణప్రియాయై నమః
91. ఓం శ్రీరామప్రియాయై నమః
92. ఓం శ్రీవిష్ణుప్రియాయై నమః
93. ఓం శంకర్యై నమః
94. ఓం శివశంకర్యై నమః
95. ఓం శ్రీతులస్యై నమః
96. ఓం కుందకుట్మలరదనాయై నమః
97. ఓం పక్వబింబోష్ఠ్యై నమః
98. ఓం శరచ్చంద్రికాయై నమః
99. ఓం చాంపేయనాసికాయై నమః
100. ఓం కంబుసుందరగళాయై నమః
101. ఓం తటిల్లతాంగ్యై నమః
102. ఓం మత్తబంభరకుంతలాయై నమః
103. ఓం నక్షత్రనిభనఖాయై నమః
104. ఓం రంభానిభోరుయుగ్మాయై నమః
105. ఓం సైకతశ్రోణ్యై నమః
106. ఓం మందకటీరవమధ్యాయై నమః

107. ఓం కీరవాణై నమః

108. ఓం శ్రీమహాతులస్యై నమః

శ్రీతులసీదేవ్యై నమః అష్టోత్తరశతనామపూజాం సమర్పయామి. శ్రీ లక్ష్మీ అష్టోత్తరశతనామపూజ కూడా చేయుట మంచిది.

## 11. ధూపమ్

**శ్లో॥ వనస్పతి రసోద్భూతో గంధాడ్యో గంధ ఉత్తమః।**
**ఆఘ్రేయ స్సర్వదేవానం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్॥**

**శ్లో॥ చందానాగరు కర్పూర ఘృతగుగ్గులుసంయుతమ్ ।**
**గృహాణ ధూపం తులసి । వందేఽహం భక్తవత్సలే।**

శ్రీ తులసీదేవ్యై నమః ధూప మాఘ్రాపయామి.

## 12. దీపమ్

**శ్లో॥ వైశ్వానరప్రజ్వలితం ఘృతకార్పాస నిర్మితమ్।**
**దీపం భక్త్యా గృహా ణేదం త్రైలోక్యధ్వాంతనాశకమ్॥**

**శ్లో॥ ఘృతవర్తిప్రదీప్తం తే మయాఽర్పిత మముం శుభే।**
**గృహాణ మంగళం దీపం సదైశ్వరప్రదాయని!**

శ్రీ తులసీదేవ్యై నమః దీపం దర్శయామి.

ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## 13. నైవేద్యమ్

**శ్లో॥ అన్నం చతుర్విధం స్వాదురసైః షడ్భి స్సమన్వితమ్।**
**నైవేద్యం గృహ్యతాం దేవి! మహాదేవి! హరిప్రియే॥**

**శ్లో॥ శ్రీఖండగండ సంయుక్తం సర్పిషాయుత మాదరాత్।**
**మయానివేదితం తుభ్యం పంచభక్ష్య సమన్వితమ్॥**

శ్రీ తులసీదేవ్యై నమః నైవేద్యం సమర్పయామి.

నివేదనకు సిద్ధము చేసిన వడపప్పు, పానకము, పండ్లు మొదలగు పదార్థములపై నీరు చల్లి, శ్రీతులసీదేవికి చూపించుచు

**ప్రాణాత్మనే నమః స్వాహా, అపానాత్మనే నమః స్వాహా, వ్యానాత్మనే నమః స్వాహా, ఉదానాత్మనే నమః స్వాహా, సమానాత్మనే నమః స్వాహా**

అని నివేదన చేయవలెను. మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. ఉత్తరాపోశనం సమర్పయామి – హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి – శుద్ధ ఆచమనీయం సమర్పయామి.)



## స్వామి అనుభవానంద వారి బ్రహ్మానుభూతి అను గ్రంథము నుండి

నేను కాశీ నుండి హరిద్వారమునకు వెళ్ళుచుంటిని. ఏదో ఒక కారణముచే బరేలీలో ఆగితిని. మరునాడు రాత్రి రైలులో మూడవ తరగతి పెట్టెలో ఎక్కితిని. దానిలో కూర్చునే స్థలమునంతనూ ఆక్రమించి, ఒక కజ్జాకోరు మనిషి పరుండి యుండెను. నన్ను అక్కడనుండి తరిమివేయుట కొరకై అతడు ముందుగా నన్ను అనేకములగు తిట్లను తిట్టెను. కాని, నేను అక్కడనుండి కదలలేదు. అతని కాళ్ళ వద్దనే కూర్చుంటిని. అపుడాతడు పరుండియే నన్ను కాళ్ళతో తన్నుట నారంభించెను. నేను మౌనముగా నుంటిని. కొంతసేపటికి అతడు, ఈయన గాంధీగారి తాతవలె నున్నాడే! అని చికాకు పడెను. నా మనస్సులో కొంత విక్షేపము మరియు దుఃఖము కలిగెను. కాని, హరిద్వార్ రానే వచ్చినది. అక్కడ నేను ఒక మహాత్ముని, తిరస్కారము కలగినపుడు దుఃఖము వచ్చుటకు కారణమేమి? అని ప్రశ్నించితిని. ఏ కాలములో నీకు తిరస్కారము గాని, దుఃఖము గాని సంప్రాప్తమైనదో, ఆ కాలములో నీవు వాటికి అన్ని విధములుగా తగియుందువు అని ఆ మహాత్ముడు చెప్పెను. అది యెట్లు? అని నేను ప్రశ్నించితిని. ఒకడు చెత్తకుప్పపై గాని, మురికి కాలవలో గాని కూర్చున్నాడనుకో; ఇంతలో, ఎవడో ఒకడు వచ్చి బుట్టెడు చెత్తనుగాని లేక మురికిని గాని వానిపై పోసినాడనుకో; అది వాని తప్పు అగునా? అని ఆ మహాత్ముడు అడిగెను. మీ అభిప్రాయమేమి? అని నేను ప్రశ్నించితిని. ఆయన ఇట్లు చెప్పెను. ఈ శరీరము చెత్తకుండీ కంటె, మురికి కాల్వ కంటె తక్కువదా యేమి? ఎముకలు, మాంసము, రక్తము, లాలాజలము, మలమూత్రములు అన్నీ దీనియందు నిండియున్నవి. దీనిని కూడా నీవు అభిమానించే పక్షములో, దానియందు తాదాత్మ్యమును చెంది కూర్చున్నచో, తిరస్కారము మరియు దుఃఖము లభించకపోతే, బ్రహ్మపదము లేక పరమానందము లభించునా యేమి?

వాస్తవములో దేహాభిమానము మాత్రమే చెల్లాచెదురైన దుఃఖమును అయస్కాంతము వలె ఆకర్షించును. అది తన కొరకు ఒక కైదును నిర్మాణము చేసుకొనును. అదియే దృఢమగు బంధనమైపోవును. దాని వలన మనము దుఃఖముచే కరిగి కరిగి మరణించుటకు సిద్ధము అగుదుము. మనము విచారించి చూచినచో, మన జీవితములో అధికాంశము దుఃఖము దేహాభిమానము అనే ఆధారముపై మాత్రమే నిలబడియున్నది. ఈ దేహాభిమానము అనే స్తంభమును పెకిలించి పారవేయుటయే దుఃఖనివృత్తికి ఉపాయము.

## కార్యక్రమములు - మాతృ ఆశ్రమం

**తేది 10-06-2023 (శనివారం) :** పరమ పూజ్యశ్రీ ఓంకారస్వామి ఆరాధన సందర్భంగా ఉ॥గం. 7.30ని॥లకు శ్రీ ఓంకార్ అష్టోత్తర శతనామార్చన (ఓంకార్ మందిరము)

**తేది 20-06-2023 (మంగళవారం) :** పూరీజగన్నాథ రథోత్సవము సందర్భముగా శ్రీకృష్ణ అష్టోత్తర శతనామార్చన గం॥7.30 ని॥లకు జరుగును.(ప్రార్థనామందిరం)

**తేది 29-06-2023 (గురువారం) :** తొలి ఏకాదశి సందర్భంగా శ్రీకృష్ణఅష్టోత్తర శతనామార్చన, విష్ణుసహస్రనామ పారాయణ (ప్రార్థనామందిరం)

| | |
|---|---|
| **1. మాతృ ఆశ్రమం**<br>శ్రీ శాంతి ఆశ్రమము<br>తోటపల్లి కొండలు,<br>పిన్ : 533 446<br>వయా శంఖవరం, కాకినాడ జిల్లా<br>సెల్ : 7382009962<br>రిసెప్షన్ : 7815890094<br>e-mail : srisanthiashram@gmail.com | **4. కోటగిరి శాఖ**<br>పీస్ సెంటర్, డార్‌మోనా రోడ్,<br>కోటగిరి - 643217,<br>నీలగిరి జిల్లా<br>తమిళనాడు<br>ఫోన్ : 04266 - 271945<br>e-mail: vsvmsktg@yahoo.com<br>vsvmsktg@gmail.com |
| **2. విశాఖ : శాంతి ఆశ్రమము**<br>లాసన్స్‌బే,<br>పెదవాల్తేరు - 530 017<br>విశాఖపట్నం<br>ఫోన్ : 0891 - 2538689<br>e-mail : srisanthiashramvsp@gmail.com | **5. కాకినాడ శాఖ**<br>శాంతి ఆశ్రమము,<br>అశోక్ నగర్<br>కాకినాడ - 533 004<br>కాకినాడ జిల్లా |
| **3. విశ్వశాంతి క్షేత్రం**<br>కైలాసగిరి<br>విశాఖపట్నం | **6. పిఠాపురం శాఖ**<br>స్టువర్టు పేట<br>పిఠాపురం - 533 450<br>కాకినాడ జిల్లా |
| Website : www.srisantiashram.org | |



## దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ. కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435 కు IFSC Code : SBIN0014774 ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా మొబైల్ నంబరు 7382009962 మరియు రిసెప్షన్ నెంబరు 7815890094కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.

సం॥ర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం. 11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ. ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)
వయా శంఖవరం - 533 446, తూ.గో. జిల్లా

## విన్నపము

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు విరాళములు ఈ క్రింది ఎఫ్.సి.ఆర్.ఎ (Foreign Contributions Regulation Act) బ్యాంక్ అకౌంట్‌కు తమ యొక్క నివసించే ప్రాంతములోని తమ బ్యాంక్ అకౌంట్ నుండి ఆదేశ కరెన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి మరియు mattavvs07@gmail.com తప్పకుండా పంపవలెను.

బ్యాంకు పేరు : State Bank of India, 11 Sansad Marg, New Delhi -110001

A/c Name : The Mission of peace - FCRA A/c No : 40127798428

Swift Code : SBININBB104

# శాశ్వత అన్నదానం

1. శ్రీ ఆలూరు శ్రీనివాసరెడ్డి గారు (మాకవరపాలెం, అనకాపల్లి) 20,000/-
వీరి తల్లిగారు శ్రీమతి ఆలూరు శేషమ్మగారి జ్ఞాపకార్థం
వీరి తండ్రి గారు శ్రీ ఆలూరు వెంకటరెడ్డి గారి జ్ఞాపకార్థం
2. శ్రీ తేతలి రామకృష్ణారెడ్డి గారు (కాకినాడ) 5,000/-
శ్రీ తేతలి సత్యనారాయణరెడ్డిగారి జ్ఞాపకార్థం
3. శ్రీ జె.ఎ.శాస్త్రి గారు (సికింద్రాబాద్) 15,000/-
వీరి తల్లిగారు శ్రీమతి జొన్నలగడ్డ వరలక్ష్మిగారి జ్ఞాపకార్థం
4. శ్రీ కె.ఎమ్.ఎమ్.కృష్ణంరాజు గారు (హైదరాబాదు) 20,000/-
వీరి అంకుల్, ఆంటీగార్లు శ్రీ రాజుగారు,
శ్రీమతి సరోజినీ కుమారి గార్ల జ్ఞాపకార్థం
5. శ్రీ సుర్‌సోమాజీ గారు (హైదరాబాద్) 2,00,000/-
6. శ్రీ ఎ.భావనారాయణ గారు (జగ్గయ్యపేట) 16,000/-
వీరి కుమార్తె ఆచంట శివానంద శ్రీహితగారి పుట్టినరోజు
సందర్భముగా మరియు ఆచంట షణ్ముఖప్రియ,
శ్రీ హాసిని గారి పుట్టినరోజు సందర్భముగా
7. డా.శ్రీకృష్ణకుమార్ గారు (రాజమండ్రి) 12,500/-
వీరి తాతగారు శ్రీ సాధనాల బాబూరావు గారు జ్ఞాపకార్థం
8. శ్రీ జి.రామకృష్ణరాజు గారు (విశాఖపట్నం) 50,000/-
వీరి భార్య శ్రీమతి గాదిరాజు బంగారమ్మగారి జ్ఞాపకార్థం
9. శ్రీ బొడ్డు చిన్నవెంకటరాజు గారు (విశాఖపట్నం) 20,000/-
వీరి కుమారుడు శ్రీ బొడ్డు వీరవెంకట సత్యశివశంకర్ గారు
కోడలు శ్రీమతి అనురాధగారి పెండ్లిరోజు సందర్భముగా
10. శ్రీ గునిశెట్టి నాగేశ్వర్రావుగారు (విశాఖపట్నం) 5,000/-
వీరి మామగారు శ్రీ వూడా వరహాలశెట్టి గారి జ్ఞాపకార్థం
11. శ్రీమతి పి.ఉషారాణిగారు (వైజాగ్) 8,000/-
వీరి తల్లిగారు శ్రీమతి దొడ్డి లక్ష్మీదేవి గారు
W/o సూర్యనారాయణ గారు పుట్టినరోజు సందర్భముగా
12. శ్రీ చెల్లూరి బాబ్జిగారు (తుని) 8,000/-
వీరి స్నేహితుడు కీ॥శే॥ రాయప్రోలు రామచంద్రరావు గారి
జన్మదినము సందర్భముగా



13. శ్రీ దాసరి వంశీకృష్ణ గారు (పిఠాపురం) 10,000/-
వీరి తాతగారు శ్రీ దాసరి సూర్యనారాయణ గారి జ్ఞాపకార్థం
14. శ్రీమతి మేకా నాగమల్లేశ్వరి గారు, & ప్రదీపిక, రజనీగారుగార్లు,50,000/-
శ్రీ మేకా విద్యాసాగర్‌గారి జ్ఞాపకార్థం (హైదరాబాదు)
15. శ్రీమతి టి. కస్తూరిబాయి గారు (పాయకరావుపేట) 10,000/-
శ్రీమతి గెద్దం కృష్ణవేణి గారి జ్ఞాపకార్థం
16. శ్రీమతి కర్రి వీరలక్ష్మి గారు (తూరంగి) 5,000/-
వీరి భర్త కర్రి వెంకట కృష్ణారెడ్డి గారి జ్ఞాపకార్థం
17. శ్రీ కంటిపూడి బలరాంగారు (వేట్లపాలెం) గోగ్రాసం నిమిత్తం 10,000/-
18. శ్రీ కోలి రామారావు గారు (వేట్లపాలెం) గోగ్రాసం నిమిత్తం 10,000/-
19. శ్రీమతి & శ్రీ మోరంపూడి సత్యనారాయణ గారు 5,000/-
(గణపతి టెంపుల్), గోగ్రాసం నిమిత్తం
20. శ్రీ యెలుగుల అయ్యారావు గారు (బాబ్జి) (గొల్లప్రోలు) 10,000/-
గోగ్రాసం నిమిత్తం
21. శ్రీ గుణ్ణం రామకృష్ణగారు (వేట్లపాలెం) గోగ్రాసం నిమిత్తం 5,000/-
22. శ్రీ కె.ఎమ్.ఎమ్.కృష్ణంరాజు గారు (హైదరాబాదు) 10,000/-
వీరి తండ్రిగారు శ్రీ కె.పిచ్చిరాజు గారి జ్ఞాపకార్థం
23. కుమారి కంచన రాధికగారు (హైదరాబాదు) 10,000/-
వీరి అమ్మమ్మగారు శ్రీమతి గెద్దం కృష్ణవేణి గారి జ్ఞాపకార్థం
24. శ్రీమతి గుండు వెంకటలక్ష్మిగారు (విశాఖపట్నం) 5,000/-
వీరి జన్మదినము సందర్భముగా
25. శ్రీ పి.హెచ్.కె. శర్మగారు (శాంతి ఆశ్రమం) 5,000/-
వీరి తల్లిగారు శ్రీమతి శారదదేవి గారి జ్ఞాపకార్థం
26. శ్రీ త్రిపురనేని యుగంధరరావుగారు (కాతేరు)వీరి తల్లిదండ్రులు 25,000/-
భార్య మరియు కుమారుడు, శ్రీ వెంకటరమణగారు,
రామాయమ్మగారు, శ్రీమతి రాజరాజేశ్వరిగారు,
శ్రీ నాగవెంకట్రావు గార్ల జ్ఞాపకార్థం
27. శ్రీమతి కుందాల గంగాదేవి గారు (హైదరాబాదు) 5,000/-
28. శ్రీ ఎమ్.కళ్యాణ్ శేషు గారు (బెంగుళూరు) 1,00,000/-

# విరాళములు

1. శ్రీ ఇంద్రకంటి రాజేష్ భార్గవ్ గారు (హైదరాబాద్) 3,000/-
2. శ్రీమతి ఎమ్.సత్యకుమారి గారు (పిఠాపురం) 10,000/-
   శ్రీ ఎమ్.జగన్మోహన్‌రావుగారి జ్ఞాపకార్థం అన్నదానం
3. శ్రీమతి అప్పసాని వీరాయమ్మ గారు (మండపేట) 5,000/-
   గోగ్రాసం నిమిత్తం
4. శ్రీ వంగవీటి శివశాస్త్రి సాయిగారు (అరువనకాడ్) 20,000/-
5. డా॥ ఎన్.ప్రభాకరరావు గారు (రాజమండ్రి) 30,000/-
6. శ్రీ సూర్యదేవర గణపతిరావు గారు (రాజమండ్రి) 10,000/-
   పూజ్య ఓంకార్‌స్వామివారి జన్మదినము సందర్భముగా
7. శ్రీ రాధారెడ్డి గారు (హైదరాబాద్) 25,000/-
8. శ్రీ సేవానంద మాతాజీ గారు (న్యూఢిల్లీ) గోగ్రాసం నిమిత్తం 10,000/-
9. శ్రీ తాడిచెర్ల రాంబాబుగారు & శ్రీమతి వరలక్ష్మి గారు 5,001/-
   (రాజోలు) స్వామీజీ జన్మదినము నిమిత్తం
10. డా॥ వి.సుదర్శన్ గారు (సూర్యాపేట) 5,000/-
    పూజ్య ఓంకార్‌జీ జన్మదినము సందర్భముగా
11. శ్రీ మోక్షగుండం సతీష్ గారు (బెంగుళూరు) 5,500/-
    పూజ్య ఓంకార్‌జీ జన్మదినము సందర్భముగా
12. పూజ్య శ్రీ స్వామి పద్మనాభానంద గారు (ఋషికేష్) 11,111/-
13. శ్రీమతి కె.రంగనాయకి గారు (చిన్మయారణ్యం) 5,000/-
    శ్రీమతి కె.అనసూయమ్మగారి జ్ఞాపకార్థం అన్నదానం
14. పూజ్యశ్రీ స్వామి ముక్తానంద గారు (ఆనందాశ్రమం) 40,000/-
    శాశ్వత విద్యాపథకము నిమిత్తం
15. స్వామిని చంద్రానంద గారు (ఆనందాశ్రమం) 21,000/-
    విద్యాఖర్చులు నిమిత్తం
16. శ్రీ సుందర్ అయ్యర్ గారు (పూణె) 5,000/-
    విద్యాఖర్చులు నిమిత్తం
17. శ్రీమతి జానకి గారు (ఆనందాశ్రమం) 7,000/-
    విద్యాఖర్చుల నిమిత్తం
18. శ్రీ స్వామి లక్ష్మణానందగారు (ఎరుకంపాలెం) 5,000/-
    పూజ్య ఓంకార్‌జీ జన్మదినము సందర్భముగా



19. శ్రీ త్సలికి సత్తిరాజు గారు (వేట్లపాలెం) 15,000/-
20. శ్రీమతి మీనా జె. దేవి గారు (చెన్నై) 5,000/-
21. శ్రీమతి శకుంతలపథ గారు (చెన్నై) 5,000/-
22. శ్రీ సుబ్బారావు ఎన్.వి. గారు (చెన్నై) 25,000/-
23. శ్రీ రాజశేఖర్ పండిత్ గారు (హైదరాబాదు) 25,000/-
24. శ్రీమతి రసిక బి. గారు (హైదరాబాదు) 50,000/-
25. శ్రీ పి.రాఘవరావు గారు (గుంటూరు), గోగ్రాసం నిమిత్తం. 10,000/-
    శ్రీమతి పి.సీతారావమ్మ గారు & సుబ్రహ్మణ్యంగారి జ్ఞాపకార్థం
26. శ్రీ ఆనంద్ గారు (హైదరాబాదు) 10,000/-
27. శ్రీమతి నివృతి గారు (హైదరాబాదు) 10,000/-
28. శ్రీమతి మనీషాగారు (హైదరాబాదు) 10,000/-
29. శ్రీమతి అర్చనగారు (హైదరాబాదు) 21,100/-
30. శ్రీ బ్రహ్మానందరావు గారు (చెన్నై) 10,000/-
    వీరి తండ్రిగారు శ్రీ ఎన్.జగన్నాధరావు గారి జ్ఞాపకార్థం
31. శ్రీ చక్రపాణి బి. గారు (విజయవాడ) అన్నదానం నిమిత్తం 10,000/-
32. శ్రీమతి వేల్పూరి సీతాదేవి గారు (విశాఖపట్నం) 3,000/-
    అన్నదానం నిమిత్తం
33. శ్రీమతి సురేఖ మోహన్‌దాస్ గారు (చెన్నై) 5,000/-
34. శ్రీ ఆర్.ఎన్.రాజు గారు (హైదరాబాదు) అన్నదానం నిమిత్తం 20,000/-
35. శ్రీ సి.హెచ్.దుర్గాప్రసాదరావు గారు (హైదరాబాదు) 20,000/-
    వీరి తండ్రిగారు డా.శ్రీ సి.హెచ్.గోపాలరావుగారి
    జ్ఞాపకార్థం అన్నదానం
36. శ్రీ వి.సౌమిని గారు (ఢిల్లీ) 5,000/-
37. శ్రీమతి మాలతి గారు (విశాఖపట్నం) అన్నదానం నిమిత్తం 25,000/-
38. శ్రీమతి పి.అమ్మాజీ గారు (హైదరాబాదు) వస్త్రదానం నిమిత్తం 5,000/-
39. శ్రీ అనిరుధ్ గుప్తా గారు (హైదరాబాదు) అన్నదానం నిమిత్తం 17,000/-
40. శ్రీ అనిల్ అగర్వాల్ గారు (హైదరాబాదు) అన్నదానం నిమిత్తం 21,000/-
41. డా.కె.సునీతగారు (విశాఖపట్నం) అన్నదానం నిమిత్తం 10,000/-
42. డా.శ్యాంసుందర్ ఆర్జాగారు (హైదరాబాదు) 1,00,000/-
    వస్త్రదానం నిమిత్తం
43. శ్రీమతి లక్ష్మీవిశ్వనాథ్ గారు (చెన్నై) 5,000/-

# శ్రీ శాంతి ఆశ్రమ ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | శాంతి ప్రదాత శ్రీ స్వామి ఓంకార్ ఆత్మకథ | 100/- |
| 2. | ఓంకార సద్భోధామృతము | 70/- |
| 3. | సోహం | 10/- |
| 4. | ఓం జపం | 10/- |
| 5. | మౌనపు ఘడియలు | 30/- |
| 6. | ప్రేమయే దైవము | 10/- |
| 7. | భగత్సాక్షాత్కారము ఇప్పుడు ఇక్కడే | 10/- |
| 8. | శాంతి దళములు | 10/- |
| 9. | ఆధ్యాత్మిక మెరుపులు | 10/- |
| 10. | సత్సంగ సందేశములు | 30/- |
| 11. | ఓంకార సూక్తులు | 10/- |
| 12. | ఓంకార స్తోత్ర కదంబం | 10/- |
| 13. | శాంతి సూక్తులు | 10/- |
| 14. | శాంతి ప్రార్థన | 20/- |
| 15. | శ్రీ శాంతి స్తోత్రమాల | 30/- |
| 16. | స్వామి ఓంకార్ ఆత్మదర్శిని | 20/- |
| 17. | సందేశ తరంగిణి | 40/- |
| 18. | నా చెల్లి పునర్జన్మ | 10/- |
| 19. | నేను ఆంగ్లభాష ఎలా నేర్చుకొన్నాను. | 20/- |
| 20. | శ్రీశ్రీశ్రీ ఓంకార స్వామి స్తోత్రము | 20/- |
| 21. | శాంతి దూత స్వామి ఓంకార్ | 30/- |
| 22. | స్వామి ఓంకార్ జీవిత విశేషాలు | 10/- |
| 23. | శ్రీ శాంతి ఆశ్రమ చరిత్ర (1917-2020) | 100/- |
| 24. | ధ్యానము | 30/- |
| 25. | పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి దివ్య సందేశములు దేశ విదేశీయ పర్యటనలు | 50/- |
| 26. | ప్రార్థనలు - ధ్యానములు | 20/- |
| 27. | విశ్వ ప్రార్థన | 20/- |
| 28. | శ్రీ శాంతి ఆశ్రమం శతాబ్ధి సంచిక | 120/- |
| 29. | నిత్య సందేశములు | 20/- |
| 30. | ఆంతర్య భావనలు | 20/- |
| 31. | శ్రీ ఓంకార బోధామృతం | 20/- |
| 32. | నాల్గు దశలలో ఉపదేశము | 10/- |
| 33. | శాంతి ప్రార్థన - స్వామి ఓంకార్ | 20/- |

This Periodical is Registered with Registar of Newspapers, New Delhi Vide R.No. 3447/57, Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2021-2023

## SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

| | | |
|---|---|---|
| 1. | Auto Biography of swami Omkar (2 Volumes) | Rs. 150/- |
| 2. | Life and Teachings of Swami Omkar | Rs. 10/- |
| 3. | Soham | Rs. 10/- |
| 4. | Cosmic Fast | Rs. 20/- |
| 5. | Meditation | Rs. 10/- |
| 6. | Om Japa | Rs. 10/- |
| 7. | Control of Mind | Rs. 30/- |
| 8. | Cosmic Flashes | Rs. 10/- |
| 9. | In the Hours of Silence | Rs. 10/- |
| 10. | The Soul of Omkar | Rs. 10/- |
| 11. | How I learned English | Rs. 10/- |
| 12. | Reincarnation of my Little Sister | Rs. 10/- |
| 13. | God Realization Now and Here | Rs. 10/- |
| 14. | Mystic Prayers and Poems | Rs. 20/- |
| 15. | The Divine Voice of Omkar | Rs. 40/- |
| 16. | Auto Biography of Omkar (Revised Edition) | Rs. 100/- |
| 17. | Petals of Peace | Rs. 20/- |
| 18. | The Story of my life and Work | Rs. 10/- |
| 19. | Priceless legacy of Swami Omkar | Rs. 10/- |
| 20. | The Four Initiations | Rs. 10/- |
| 21. | Musings | Rs. 20/- |
| 22. | Peace Prayer | Rs. 20/- |

THE MISSION OF PEACE
శ్రీ శాంతి ఆశ్రమము
పోస్టు: శాంతి ఆశ్రమము
(వయా) శంఖవరం - 533 446
తూ॥గో॥జిల్లా, (ఆం.ప్ర.)
ఫోన్ : 7382009962
email: srisanthiashram@gmail.com
www: www.srisantiashram.org

Book Post

______________________________

______________________________

______________________________

Printed by Mohan Graphics and Published by MVV Satyanarayana on behalf of The Mission of Peace - Sri Santi Ashram and printed at Mohan Graphics, Kakinada - 533 001. Ph:0884-2361419 and Published at Thotapalli Hills-533 446, Ph: 73820 09962 Editor : Swamini Vinamrananda